# ఆంతరంగిక విషయం

బి. విద్యాసాగర్

రాజారావు, పక్క భాగంలోకి అద్దెకు వచ్చిన భుజంగరావు, నాగలక్ష్మిల దాంపత్యం ఎలా వుందో రోజూ గమనిస్తున్నాడు. వాళ్ళు ఆ భాగంలోకి వచ్చిన దగ్గరనుంచి రోజూ పోట్లాడుకుంటూనే వున్నారు. ఏదో విషయంమీద పోట్లాడకోవడం, మూతి బిగించుకోవడం భర్త భార్యను చావచితకబాదడం జరుగుతూనే వుంది. ఒక్కరోజు నవ్వుతూ, సరదాగా, అన్యోన్యంగా వుండటం లేదు. ఇద్దరూ నాగుపాములే. బుసలు కొడుతూ వుంటారు. ఈ రెండు పాముల మధ్య యిద్దరు పిల్లలు నలిగిపోతున్నారు. ఒకళ్ళనొకళ్ళు అర్థంచేసుకోకపోవడం. వొకళ్ళమీద మరొకరు అధికారం చెలాయించాలనుకోవడం, దానితో మాట మాట పెరిగి యుద్ధం చెలరేగడం జరుగుతోంది. ఇద్దరికీ ముక్కు మీద వుంటుంది కోపం. క్షణంలో ఆవేశం వస్తుంది. భగవంతుడు యిలాంటి వాళ్ళను వొకచోట యెందుకు చేర్చాడో అనిపిస్తుంది.

"ఏమండీ! నాకొక మంచి చీర కొనిపెట్టండీ!

"ఇప్పుడుకాదు. నా దగ్గరడబ్బు లేదు."

"ఎప్పుడూ అమాటే అంటారు. మీరేమీ కొనిపెట్ట నక్కరలేదులెండి. మా పుట్టింటికి వెళ్తే, మా వాళ్ళు కొనిపెడతారు."

"అంటే నేను నీకు చీర పెట్టలేని అసమర్థుడిననా నీ వుద్దేశం!" అంటాడు భుజంగరావు కోపంగా.

ఇలా సాగుతుంది సంభాషణ. వెంటనే యుద్ధం ప్రజర్విల్లుతుంది. తిట్టుకుంటారు. అతను భార్యను పట్టుకొని కొడతాడు. మరొంసారి

"ఏమే! వంటఅయిందా! ఆఫీసుకు టైయం అయింది."

"యింకా కాలేదు. అరగంట ఆలశ్యం వుంది."

"ప్రొద్దుననుంచి యేమి చేస్తున్నావు?"

"గాడిదలు కాస్తున్నాను! ఏమిటా ప్రశ్న? ప్రొద్దుటనుంచి యింటి చాకిరీ చేసుకోలేక నేను నానా అవస్థ పడుతుంటే, సహాయం చేయకపోగా, అర్థంలేని ప్రశ్నలు" ఇలా నాగలక్ష్మి కయ్యానికి కాలు దువ్వుతుంది. చాలా చిన్న విషయంమీద వారి యిద్దరికీ పోట్లాట వస్తుంది. ఇద్దరికీ సహానంలేదు. చాలాత్వరగా కోపం ఆవేశం వస్తుంది. వంట కాలేదంటే అతను హోటల్లో భోజనం చేసి ఆఫీసుకి వెళ్తాడు. లేక పోతే భార్యమీద ఆగ్రహంతో నిరాహార దీక్ష వహిస్తాడు. అతను భోజనం చెయ్యకుండా ఆఫీకుసుకు వెళ్తే, నాగలక్ష్మి కూడా భోజనం చేయకుండా అలిగి కూర్చుంటుంది. ఆ విషయం తెలిసి, అతను రాత్రికి భోజనంచేయనంటాడు ఇలా శీతల యుద్ధం సాగుతుంది.

"నాకు ఆకలేస్తున్నది. టిఫిన్ చేస్తావా! అంటాడు శలవురోజున భుజంగరావు.

"ఇంట్లో సరుకులుఅయిపోయాయి. తీసుకురండి. అలాగేచేస్తాను" అంటుంది నాగలక్ష్మి.

"నువ్వు ఇంట్లో తీరిగ్గావుంటావు కదా! ఆమాత్రం సరకులు తెచ్చుకోలేవా!"

"నావల్లకాదు."

ఛీ! అన్ని పనులు నేనే చేసుకోవాలి!" అంటూ విసుక్కుంటాడు. తరువాత మాటామాటా పెరుగుతుంది. యుద్ధంప్రారంభమవుతుంది.

ఒకరోజు భుజంగరావు, భార్యను పట్టుకొని చావచితక కొడుతుంటే ఆమె ఏడుపు, అతని గర్జింపు విని రాజారావు వెళ్ళి 'పోరాటం' ఆపుదామనుకున్నాడు కానీ 'అంతరంగిక విషయము' అని వూరుకున్నాడు. కానీ యింకా యుద్ధం తీవ్రంగా సాగుతుంటే, జోక్యం కలిగించుకుందామని వరండాలోకివెళ్తే భర్త, భార్య మీదకు విసరిన గరిటె అతని కాలికి వచ్చితగిలింది. వెంటనే పోలీసు స్టేషనుకువెళ్ళి రిపోర్టు చేశాడు, కుంటుకుంటూ వెళ్ళి.

"అతను భార్యను పట్టుకుని రోజూ కొడుతున్నాడండీ! ఇవాళ అతను భార్య మీదకు గరిటె విసరితే, అది గురితప్పి వచ్చి నాకు తగిలింది. మీరు అతనిని గట్టిగామందలించాలి.

[ తరువాయి 28 వ పుట]

## బంధం

రచన: యమ్. ఉమాకాంత్

ఏనాటిదో కదా నేస్తం యీబంధం!
సుదూరతీరాల్లో సుగమ్యపు
బాటల్లో ఉన్నామూ,
సులేఖల్లోనే ఒకరికొకరం
చేరువైనామూ,
సహృదయాల లాస్యం తెలుసు
కున్నామూ,
ఇదే కదా నేస్తం మిత్రబంధంలోని
విచిత్రం!

ముఖాముఖం మొహం తెలియలేదూ,
ముఖాముఖి కలియలేదూ.
ముందస్తుగా అనుకోలేదూ,
అయినా ఇదేకదా నేస్తం
స్నేహానుబంధం!

వీణియలో నాదంలా
గానంలోని రాగంలా
గళంలోని గీతంలా
మిళిత సమయం ఎప్పుడో కదా
మిత్రం!

కనరాని దూరంలో ఉన్నా
కనులతో చూడ(లే)కున్నా
కమనీయ భావాలతో
మదిలోని రాగాలతో దరిచేరాం!
సరి వచ్చాం!

మధుర భావనాలహరిలో
మరపురాని హాయిలో
తనరు మేను మరుస్తూ
తనరారుదాం నేస్తం! ఇదేకదా
స్నేహ పవిత్రానుబంధం!

## NOTICE

In The Court Of The IInd Assistant Judge, City Civil Court, Hyderabad

O. P. No. 19of 1971.

Between:

Cherukupalli Ravindranath Sastry
Petitioner

And

1. Cherukupalli Annapoornamma
2. Suri Lopa Mudra
3, Rayaprolu Anuradha
Respondents

The petitioner filed the above petition for the issue of succession certificate in respect of the properties of his father , Late Rama Sastry who died intestate on 5-10-1970 and the petition is posted to 26-7-1971 for enquiry at 11 A. M. If any person is desirous for filing objections, he may do so. Otherwise the case will be decid:d exparty.

R.V. Vidya Sagar
V,S.N. Sarma
Advocates for Pet'tioner

[ 5 వ పుట నుండి ]

భార్యను కొట్టకూడదని, గౌరవించాలని నచ్చచెప్పాలి."

"లాభం లేదు. అది వాళ్ళ ఆంతరంగిక విషయం. బంగ్లాదేశ్ పోరాటం లాంటిదే యిది." అన్నాడు ఇనస్పెక్టర్.

"పోనీ, నా కాలికి దెబ్బ తగిలింది దీనికి అతని మీద చర్య తీసుకోండి."

"లాభం లేదు. మిమ్మల్ని అతను గాయ పఠిచినప్పుడు యెవరూ చూడలేదు కదా!"

"అవును చూడ లేదు."

"సాక్ష్యం లేనప్పుడు మేము యేమీ చేయలేము." అన్నాడు ఇనస్పెక్టర్.

***


## శుభవార్త

డాక్టర్లకు సాధ్యంగాక వదిలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును. లావుపాటివారు సన్నగను, బలహీనులను బలవంతులుగను చేయబడును. మధుమేహం, కుష్ఠు, బొల్లి, కేన్సర్, క్షయ, సంతానము లేనివారుకూడ శ్రీయోగిగారి చికిత్సవలన సంపూర్ణ ఫలమును ఓడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును, చికిత్సవలన దేహములో నున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనం కలుగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలెను.

అడ్రసు
శ్రీ యోగాశ్రమము
పి. ఓ. పెదవాల్తేరు,
విశాఖపట్నం.